కోటి సంతకాల పత్రాలు అందజేత

సంతకాల పత్రాలను చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరమ్మకి అందజేస్తున్న అక్కరమాని రామునాయుడు మరియు 2వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - భీమిలి : విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణఉద్యమంలో భాగంగా భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఎస్‌టియు జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం సాయంత్రం రెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన రెడ్డిపల్లి జగదీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాలకు, సమస్యల పరిష్కారానికి ఎస్ టి యు చేస్తున్న కృషిని వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమంది పైడిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతున్న దన్నారు. అందుకు ఉపాధ్యాయులందరూ వారి పనితీరు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క సంఖ్య పెరిగేలా కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంస్కరణల పేరుతో ఉపాధ్యాయునిపై తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న యాప్లను, విధానాలను మార్చాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సుప్రీంకోర్టు

తీర్పును అనుసరించి ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష ఉత్తీర్ణత తప్పనిసరిగా సాధించాలని లేనియెడల భవిష్యత్తులో పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, సర్వీస్ లో కొనసాగే అర్హత లేదని తీర్పు సారాంశం ఉండటం వల్ల ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైనదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కలుగ చేసుకుని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు.

పిఆర్సి కమిషన్ వేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు ఆశగా ఎదురుచూస్తున్న పిఆర్సి కమిషన్ వేసి తక్షణమే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల డిఏ విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా నిబంధనలకు అనుగుణంగా కాలాను గుణంగా ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు ఉపాధ్యా యులకు అవసరానికి ఉపయోగ పడే విధంగా వారు దాచుకున్న పిఎఫ్, ఏపీజీఎల్ఐ సంపాదిత సెలవు వంటి సొమ్మును వెంట వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎస్‌టియు నూతన కార్యవర్గం : ఎస్‌టియు విశాఖ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాబడింది. జిల్లా అధ్యక్షురాలుగా శ్రీమతి చంద్ర పద్మావతి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఎండాడ పాఠశాల ప్రధాన కార్యదర్శిగా ఈ మంది పైడిరాజు హెచ్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవివరం, కోశాధికారిగా పి.దేవుడు బాబు చంద్రంపాలెం, రాష్ట్ర కౌన్సిలర్లుగా రెడ్డిపల్లి జగదీష్ బాబు పద్మనాభం మండలం, చుక్కల స్వామి డైట్ భీమిలి, సుంకర రమేష్ మద్ది హైస్కూలు, అసోసియేట్ అధ్యక్షునిగా విజినిగిరి శంకర్రావు హెచ్ఎం రేవుడి, ఉపాధ్యక్షునిగా పురుషోత్తం జీవీఎంసీ పాఠశాల, ఆంజనేయులు, పి సత్యనారాయణ రెడ్డి ఎంజీఎం పాఠశాల, జిల్లా కార్యదర్శిగా బివిఎన్.కుమార్ శ్రీహరిపురం శ్రీహరిపురం పాఠశాల, తలాడ రామకృష్ణ పద్మనాభం, మహిళా కార్యదర్శులుగా సునీత, రత్నవల్లి, గౌరవ అధ్యక్షులుగా కే ప్రభాకర్, అప్పలరాజు పిడి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అర్జీలకు శాస్వత పరిష్కారం చూడండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీ దారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపించాలని, పరిష్కారం కాకపోతే అర్జీదారునికి ఎందుకు పరిష్కారం కాలేదో సహేతుక కారణాలతో వివరించాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ సందర్భంగా సోమవారం అర్జీలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రీ ఓపెన్ అయితే హెచ్చరికలు కాదు,ఇకపై క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటా మన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కరించకపోతే మెమోలు జారీ చేస్తామన్నారు. ఆడిట్ టీంలు జాగ్రత్తగా పరిశీలన చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు.

జనసైనికుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అగనంపూడి : గత కొన్ని నెలల క్రితం దురదృష్టవశాత్తు నగరంలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన 79వ వార్డు పాత అగనంపూడికి చెందిన జనసైనికుడు తలారి సాయి మహర్షికి తల మరియు వెన్నెముక తీవ్రంగా గాయ పడటంతో అనేక శస్త్ర చికిత్సలు చేయటంతో ప్రాణాపాయం తప్పి అనంతరం మామూలు స్థితికి రావటానికి కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్నాడు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు స్థానిక అగనంపూడి జనసేన కార్యకర్తలు మరియు నాయకులు సమిష్టిగా ముందుకు వచ్చారు. ఆదివారం ఉదయం 10:00 గంటలకు, 79వ వార్డు వేపచెట్టు కూడలి యందు ఉన్న జనసేన పార్టీ కార్యాలయము నందు గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విందుల వెంకటరమణ గారి చేతుల మీదుగా సాయి మహర్షి తల్లిదండ్రులు తలారి శంకర్ మరియు కుమారి గార్లకు రూ.75000/-లు అందించారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు అధ్యక్షులు మేడిశెట్టి విజయ్, ఉపాధ్యక్షులు దాసరి శ్రీను,కార్యదర్శి నక్కా చినదేముడు, గల్లా చిన్నారావు, గవర చిన్నారావు, నారపిన్ని అప్పలరాజు, గల్లా ఈశ్వరరావు, గల్లా సాయి,తలారి సన్యాసిరావు, శేఖర్, నరేష్ తమ్మిన బొర్రయ్య, మామిడి హనుమంతరావు, మేడశెట్టి చందు, నవీన్, మత్సరాజు, రమణమూర్తి, గొంతిన చందు, కణాటి రమణ, సీరం ప్రసాద్, మేడశెట్టి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 86 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 86 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జీవీఎంసీ విభాగాధిపతులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 86 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 08, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 06, 5వ జోన్‌కు 11, 6వ జోనుకు 22, 8వ జోన్ కు 06, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 13, రెవెన్యూ విభాగమునకు 12, ప్రజారోగ్య విభాగమునకు 04, పట్టణ ప్రణాళిక విభాగమునకు 33, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 03, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 86 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇఎన్ వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్ శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి. రమణ,డిడిహెచ్ ఎం. దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్లాప్ మిత్ర కార్మికుల సమస్యలు పరిష్కారించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో భీమిలి, పెందుర్తి, అనందపురం, పద్మనాభం, మండలాలలో మేజర్, మైనర్ పంచాయితీలలో గత 30 సంవత్సరాల నుండి అటు ప్రభుత్వం, ఇటు పంచాయతీలలో తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేస్తున్నా పారిశుద్ధ కార్మికులు బ్రతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ అన్నారు. కరోనా టైం లో సైతం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కుటుంబ సభ్యులను వదిలి, రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలు ఆరోగ్యమే మా ఆరోగ్యం అని సేవ చేస్తే కనీసం కనికరం లేని అధికారులు మా జీతాలు కొంచెం అయినా పెంచలేదని వాపోయారు. స్వచ్ఛ భారత్ కార్మికులు క్లాప్ మిత్ర నెలలుతరబడి జీతాలు రాక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వీధులు, కాల్వలు శుభ్రం చేయడమే కాకుండా అనేక రకాల పనులు ఉపయోగిస్తున్నారు. మాకు జీతాలు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వాడుకోవాలని, తర్వాత సర్దుబాటు చేస్తామని తమరి ఆఫీసు నుండి ఉత్తర్వులు జారీ చేసినా, అధికారులు అమలు చేయలేదు. జీతాలు అడిగితే పనులు మానుకోమని బెదిరిస్తున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం 6000 రూపాయలు నుండి పదివేల రూపాయలు జీతం పెంచుతూ 680జీవోను విడుదల చేసినారు. ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. 680 జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.,మేజర్ పంచాయితీ లో పనిచేస్తున్న కార్మికులు, కార్మిక చట్టాలు అములు చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండపు ఈశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజు, టీ. పద్మనాభం, సత్య నారాయణ, చెల్లూరి కృష్ణ, అప్పారావు.అంజిబాబు. పసుపులేటి రాజు. తదితరులు పాల్గొన్నారు

అన్న సమారాధన ప్రారంభించిన శరగడం

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి ప్రాంతం, జీవీఎంసీ 96 వ వార్డు పరిధిలోగల ద్రోణం రాజు నగర్ రెల్లి కాలనీ నందు వెలసిన శ్రీ పోలమాంబ ఆలయ మూడో వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, అనకాపల్లి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ శరగడం చిన్న అప్పల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన అప్పల నాయుడు భక్తులకు స్వయంగా వడ్డించి ఆప్యాయతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు శ్రీను ఎం శ్రీను శంకర్రావు కృష్ణ అప్పారావు పైడిరాజు ఈశ్వరరావు, ఎన్.అర్జున పాల్గొన్నారు

46వ వార్డులో అభిమానుల సందడి మధ్య కేకే.రాజు కేక్ కటింగ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు జన్మదినోత్సవం 46వ వార్డు పరిధిలోని శాంతినగర్ వార్డ్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జీవీఎంసీ కో-ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు ఆధ్వర్యం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ హాజరై, కార్యకర్తల సందడి మధ్య కేక్ కట్ చేసి, రాజుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు, చిన్నారులకు పండ్ల పంపిణీ చేయడంతో కార్యక్రమం సేవా కార్యక్రమాలతో మమేకమైంది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సతీష్ మాట్లాడుతూ "ప్రజల పక్షాన, ప్రజల కోసం, ప్రజల మధ్యే ఉంటూ పోరాటయోధుడిలా పనిచేసే నాయకుడు కేకే రాజు అని ,ప్రజల కష్టసుఖాలను అర్థం చేసుకుంటూ, వారితో కలిసి ఉండే నిజమైన ప్రజానాయకుడు. విశాఖ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడుస్తున్న రాజు వంటి నాయకుడు మన మధ్య ఉండడం శుభపరిణామం," అని కొనియాడారు. ప్రజలతో ఆప్యాయత, సేవా భావం, అందుబాటులో ఉండే నడవడి వల్ల 46వ వార్డు పరిధిలో రాజుకి విశేష ప్రజాభిమానాన్ని ఈ వేడుక మరోసారి స్పష్టం చేసింది. కార్యక్రమ స్థలం అభిమానులతో, కార్యకర్తలతో సందడి చేసి పండగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవిందరాజు, కె.చిన్నా, దూది నర సింగరావు, కోట రామారావు, సింగంపల్లి రామారావు, బొట్ట రాజు,సీతయ్య రెడ్డి, కే ఈశ్వరరావు,అప్పలరెడ్డి, అనిల్ శర్మ, అప్పలరాజు, డానియల్, జగదీష్, శ్రీను, విజయలక్ష్మి, దేవి, కోదండ, రాంబాబు, పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఒలింపిక్స్ పతకమే లక్ష్యం
అథ్లెట్ జ్యోతి ఎర్రాజీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే తన లక్ష్యమని భారత అగ్రశ్రేణి క్రీడా కారిణి జ్యోతి ఎర్రాజీ తెలిపారు. ఒలింపిక్ పతకం సాధించిన తర్వాత ప్రభుత్వ సహకారంతో విశాఖ లేదా రాష్ట్రంలో ఏదో ఒక చోట అథ్లెటిక్స్ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విశాఖ పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం (సాల గ్రామపురం) శివాజీ పార్కులో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళ నంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాల గ్రామపురం పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థిని అయిన జ్యోతి ఎర్రాజీ ఈ వేడుకలో పాల్గొని చిన్న నాటి స్నేహితులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోర్టు స్కూల్ లో చదువుకుని క్రీడల్లో రాణిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇటీవల అర్జున అవార్డు ప్రకటించినట్లు జ్యోతి తెలియజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు నాగనబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో ఆమె తన లక్ష్యాన్ని మిత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్. అనీల్ కుమార్, సంయుక్త కార్యదర్శి జి. రమణ బాబు, కోశాధికారి ఏవీ.హరికుమార్, ఉపా ధ్యక్షులు కె.కనక మహాలక్ష్మి, జి.శ్రీదేవి, జి.ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎన్.గోపి, కార్యవర్గ సభ్యులు పిఎన్ఆర్ విక్టోరియా, సిహెచ్ విజయలక్ష్మి, స్కూల్ మొదటి టెన్త్ బ్యాచ్ 1982 నుండి చివరి బ్యాచ్ 2024 వరకు గల అన్ని బ్యాచ్ నుండి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్న నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పోర్టు స్కూల్ నుంచి ఒలింపిక్స్ వరకు వెళ్లిన జ్యోతి ఎర్రాజీని పూర్వ విద్యార్థుల సంఘం ఘనంగా సత్కరించింది.

తిరుమల పరకామణి చోరి చిన్నదా జగన్ : గంటా నూకరాజు ఫైర్

విశాలాంధ్ర - భీమిలి : వైసిపీ ప్రభుత్వంలో చోటుచేసుకున్న తిరుమల పరకామణి చోరీ చాలా చిన్న విషయమని తేల్చి చెప్పడం వెనుక పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి అంతరార్థం ఏమిటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు ప్రశ్నించారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. రెండేళ్ల క్రితం వైసిపీ హయాంలో చోటుచేసుకున్న తిరుమల పరకామణి చోరీ చాలా చిన్న విషయమని చెప్పడం జగన్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. అప్పట్లోనే ఈ వ్యవహారంపై ఒకరు పిర్యాదు చేశారని గుర్తు చేసారు. ఈ విషయమై నాటి వైసిపీ ప్రభుత్వం పెద్దలు కలుగచేసుకొని ఎక్కడ చెడ్డపేరు వస్తుందో అని ముందుగా ఆలోచించి లోక్ అదాలత్ లో పిర్యాదుదారుడుకి, చోరీకి పాల్పడిన వ్యక్తికి మధ్య రాజీ కుదిర్చి వ్యవహారాన్ని క్లోజ్ చేశారని అన్నారు. కానీ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ ఈ పరకామణి వ్యవహారం బయటకు వచ్చిందని అన్నారు. ఈ క్రమంలోనే పిర్యాదు దారుడి యొక్క శవం రైలు పట్టాలు దగ్గర దొరకడం, చోరీకి పాల్పడిన తిరుమల ఉద్యోగి రవికుమార్ తప్పు జరిగిందని మీడియా ముందుకు వచ్చి ఒప్పుకోవడం దేనికి నిదర్శనమని అడిగారు. సాక్ష్యాత్ చోరీకి పాల్పడిన తిరుమల ఉద్యోగి రవి కుమార్ అనే వ్యక్తే తప్పు చేశానని అందుకు ప్రాయశ్చిత్తంగా తన ఆస్తిలో 90 శాతం దేవుడికి దక్షిణం రూపంలో అందజేస్తానని చెప్పిన విషయం జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. తప్పు చేశానని ఆయనే ఒప్పుకున్నప్పుడు జగన్ రెడ్డి ఎందుకు కంగారు పడుతున్నారని అన్నారు. ఇంతా జరిగినా సొంత మీడియా ముందుకు వచ్చి గంటలకొలది ప్రెస్ మీట్లు పెట్టి చోరీ చాలా చిన్నదని వితండవాదం చేస్తున్నారని అన్నారు. అంటే ఇదంతా మీకు తెలిసే జరిగిందా..? జగన్ రెడ్డి అని నేను అడుగుతున్నా... వేల కోట్ల రూపాయలు దోచుకొనే వారికి ఇది చిన్న విషయం కావచ్చు కానీ పవిత్ర పుణ్య క్షేత్రంలో ఇలా జరగడం దేనికి సంకేతమని గంటా నూకరాజు ప్రశ్నించారు.

చందక పంచాయతీ నుంచి కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం మండలం లో వైఎస్ఆర్ సిపి కార్యా ల యంలో భీమిలి నియో జక వర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పిలుపు మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు పిలుపుతో 200 సంతకాలు చేసిన ఫైళ్లు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) సోల్జర్ అధినేత సిరమ్మ చేతులు మీదగా చందక పంచాయతీ సర్పంచ్ బంక శ్రీను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంక శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును కూటమి ప్రభుత్వం నాశనం చేసేందుకు ప్రక్షాళన చేస్తుందని అందుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేయడం జరిగిందని తెలిపారు.

జీఓ నెం.44 కట్టుదిట్టంగా అమలు చేయాలి : కొండా రాజీవ్ గాంధీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మల్టీప్లెక్సులు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు వంటి వాణిజ్య సంస్థలలో మొదటి 30 నిమిషాలు పూర్తి ఉచితంగా పార్కింగ్ చేసుకోవచ్చు అని, 30 నిమాషాలు దాటి గంటలోపు అయితే ఏదైనా షాపింగ్ చేసిన బిల్ లేదా సినిమా టికెట్స్ చూపించి పూర్తి ఉచితంగా పార్కింగ్ చేసుకోవచ్చు అని, ఒకవేళ గంట దాటితే షాపింగ్ బిల్ లేదా సినిమా టికెట్ ధర పార్కింగ్ ఫీజు కంటే ఎక్కువ ఉంటే అపుడు కూడా పూర్తి ఉచితంగా పార్కింగ్ చేసుకోవచ్చు అని ప్రభుత్వం జారీ చేసిన జీఓ 44 చెప్తుంది అని దానినే కట్టుదిట్టంగా అమలు చేయమని అభ్యర్థిస్తు సోమవారం జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ కి అడ్వకేట్ కొండా రాజీవ్ గాంధీ వినతి పత్రం సమర్పించారు. మల్టీప్లెక్సులు, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు వంటి వాణిజ్య సంస్థలు ప్రభుత్వం నిర్ణయించిన నియమాలను ఉల్లంఘిస్తూ అధిక పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, పౌరుల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలపై భారం పడకుండా పార్కింగ్ ఫీజుల నియంత్రణపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం, పిర్యాదులపై ప్రత్యేక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేయడం, నియమాలను అతిక్రమించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలను ఈ విజ్ఞప్తిలో ప్రస్తావించాను. జీవీఎంసీలో పౌరహక్కులను కాపాడేందుకు, ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాను. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఈ అంశంపై నిరంతరంగా పోరాటం చేస్తాను అని కొండా రాజీవ్ గాంధీ మీడియాకి తెలిపారు.

గీతం వేదికగా 9 నుంచి సౌత్ జోన్ టీటీ పోటీలు

విశాలాంధ్ర - మధురవాడ : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా డిసెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల టేబుల్‌టెన్నిస్ (టి.టి) పోటీలను నిర్వహిస్తున్నట్లు గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్ తెలియజేశారు. గీతం విశ్వవిద్యాలయంలో సోమవారం తేది:08-12-2025న నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గీతంలో జరిగే సౌత్ జోన్ టిటి పోటీలకు దక్షిణ భారత దేశంలోని 84 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది టిటి క్రీడాకారిణులు పోటీలలో పాల్గొంటారని వీరిలో 50 మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. పోటీలకు అత్యధికంగా కర్ణాటక నుంచి 28 జట్లు, తమిళనాడు నుంచి 22 జట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి 18 జట్లు, తెలంగాణా మరియు కేరళ నుంచి 7 జట్లు చొప్పున, పాండిచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. సౌత్ జోన్ పోటీలలో విజేతలు త్వరలో తెలంగాణా లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే ఫైనల్ పోటీలలో టైటిల్ కోసం తలపడతాయని పేర్కొన్నారు. గత ఏడాది విజేతలుగా నిలిచిన 4 జట్లును క్వార్టర్ ఫైనల్స్‌లో నేరుగా పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామన్నారు. టేబుల్ టెన్నిస్ వరల్డ్ ర్యాంకింగ్ 84వ స్థానం క్రీడాకారిని యశశ్విని గోర్పాడే ఈ పోటీలలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని తెలిపారు. విశాఖ పట్నం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సాంకేతిక సహకారంతో ఎఐయు నిబంధనలకు అనుగుణంగా పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. విలేకరుల సమావేశంలో గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ ఎన్. శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి, ఎస్.రితేష్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ 4లో కొనసాగుతున్న అనధికార నిర్మాణాల తొలగింపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : అనధికార నిర్మాణాల తొలగింపు చర్యలు కొన సాగుతూనే ఉన్నాయి. సోమవారం జీవీఎంసీ పరిధిలో జోన్ 4 లో గోల్లల్లవీధి 27 వార్డు లో ఉన్న డోర్ నం.20-100-29/2 వద్ద, 37 వార్డు లోని అస్సిపాప స్ట్రీట్లో ఉన్న డోర్ నం.20-72-3 ప్రాంతాలలో ఆమోదిత భవన నిర్మాణ పథకానికి విరుద్ధంగా, పట్టణ ప్రణాళిక నిబంధనలు, బిల్డింగ్ బై లాస్‌కు వ్యతిరేకంగా నిర్మించబడిన అనధికార నిర్మాణాలను జి.వి.ఎం.సి టౌన్ ప్లానింగ్ విభాగం సోమవారం పరిశీలించి అధికారికంగా నిర్మించిన కట్టడాలను తొలగింపు చర్యలు చేపట్టింది. ప్రజా భద్రత, రహదారి విస్తరణ, అగ్ని ప్రమాద నియంత్రణ, పట్టణ రూపకల్పన ప్రమాణాలు మరియు నగర అభివృద్ధిని పరిరక్షించేందుకు ఈ చర్యలు అమలు చేయబడినాయి. ఆమోదిత ప్లాన్ కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం భవన యజ మానుల బాధ్యత కావడంతో పాటు, నియమాలను అతిక్రమించే ఏ విధమైన నిర్మాణాలు నగర ప్రణాళికకు భంగం కలిగిస్తాయని టౌన్ ప్లానింగ్ విభాగం స్పష్టం చేసింది. ఇదే సందర్భంలో ప్రభుత్వము ఇటీవల ప్రకటించిన బిల్డింగ్ పెనలైజేషన్ స్కీంను పౌరులు వినియోగించుకోవాలని జోన్ 4 ఏసిపి ఝాన్సీ లక్ష్మి విజ్ఞప్తి చేశారు. 31.08.2025 నాటికి లేదా ఆ తేదీకి ముందు నిర్మించబడిన భవనాలు మాత్రమే ఈ పథకానికి అర్హులు కావడంతో, తమ నిర్మాణాలు నిబంధనల ఉల్లంఘన / అనదికరకముగా నిర్మించిన వాటిని పౌరులు ఈ యొక్క సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఈ పథకం ద్వారా చట్టబద్ధతను పొందాలని ఆమె అనధికార నిర్మాణదారులకు తెలియజేశారు.

జిల్లాలో 100 హెక్టార్‌లలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం

- 100 శాతం రాయితీతో రైతులకు మొక్కలు
- కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా పరిధి లోని 3 మండలాల్లో 100 హెక్టార్ లలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం..ఎన్ .హరేందిర ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కలను వంద శాతం రాయితీతో రైతులకు అందిస్తున్నదని, ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటల నిర్వహణకు సంవత్సరానికి రూ.5250 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు హెక్టార్కు రూ.21,000 రాయితీ అందిస్తుందన్నారు. బిందు సేద్యం నీటి వసతి పరికరాలపై కూడా ప్రభుత్వం రాయితీ అందిస్తుందని తెలిపారు. నీటి వసతి కలిగి ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తులను తమ గ్రామాల లోని రైతు సేవ కేంద్రాల్లో అందజేయాలని కలెక్టర్ కోరారు.

25- 30 సంవత్సరాలపాటు నిరంతర

ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్
జిల్లా ఉద్యాన అధికారి శ్యామల

ఆయిల్ పామ్ స్థిరమైన ఆదాయం ఇచ్చే పంటని, ఒకసారి నాటితే 25 - 30 సంవత్సరాలు వరుసగా ఉత్పత్తిని ఇస్తూ రైతుకు నిరంతర ఆదాయం సమకూరుస్తుందని జిల్లా ఉద్యాన అధికారి శ్యామల తెలిపారు. మొదటి కాపు 3 నుండి 4 టన్నులు వస్తుందని ఎనిమిదేళ్ల వయసు ఉన్న తోటల్లో 8- 10 టన్నుల దిగుబడి వస్తుందని, ప్రస్తుతం టన్ను ధర రూ.19,600 వరకు ఉందన్నారు. తోట వేసిన 3 నుండి 5 సంవత్సరాలు కాలంలో అంతర పంటలుగా కూరగాయలు, అరటి, పూల మొక్కలు వేసి ఆదాయం పొందవచ్చు అన్నారు. 6- 7 సంవత్సరాలు నిండిన తర్వాత కోకో లాంటి పంటలు వేసుకోవచ్చు అన్నారు తద్వార అదనపు ఆదాయం పొందవచ్చు అన్నారు. దళారుల ప్రమేయం లేకుండా శాంతి ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మన జిల్లాలో కొనుగోలు చేస్తారని చెప్పారు. పామ్ ఆయిల్ ధర నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ ధర నిర్ణయక కమిటీని ఏర్పాటు చేసిందని ఈ కమిటీలు ఆయిల్ ఫామ్ రైతులు, ప్రొఫెసర్లు, అధికారులు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ 3 నెలలకు ఒక్కసారి ధర నిర్ణయిస్తుందని, దీనికి రైతులు మిల్లుల యాజమాన్యాలు కట్టుబడి ఉంటాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో స్థిరమైన ఆదాయం ఇచ్చే పంటలలో పామ్ ఆయిల్ ఒకటని, వాతావరణం, నేలలు నీటి వనరులు ఆయిల్ పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయని, ఆయిల్ ఫామ్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని హార్టికల్చర్ అధికారి శ్యామల కోరారు.

స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేయాలి
కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక దండి

విశాలాంధ్ర - విశాఖపట్నం : రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు స్టీల్ ప్లాంట్‌ని కాపాడతాం అని ఎన్నికల ముందు హామీలు ఇచ్చాయని, ఇప్పుడు అందరు స్టీల్ ప్లాంట్ విషయం గాలికి వదిలేసాయని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ప్రియాంక దండి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గేట్ వద్ద నిర్వాసితులు చేస్తున్న ధర్నాలో ప్రియాంక దండి పాల్గొని ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని పట్టించుకోవడం మానేశాయని విమర్శించారు. దేశంలో 130 మిలియన్ టన్నులు స్టీల్ ఉత్పత్తి చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది, విశాఖ స్టీల్ ప్లాంట్ ని చంపేస్తే లక్ష్యం ఎలా చేరుకుంటుందని ఆమె ప్రశ్నించారు. ఉద్యమాన్ని మెల్లగా పలచన చేసి అదానికి అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ మరియు నిర్వాసితులతో కాంగ్రెస్ పోరాటం చేసి కాపాడుకుంటుందని ఆమె అన్నారు. నాలుగో తరం వచ్చిన భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఇంతవరకు ఉద్యోగం ఇవ్వలేదని, వారికి ఉద్యోగం ఇచ్చే వరకు నిరుద్యోగ భృతి 25000 ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రియాంక డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాండవ గాయత్రి, గాజువాక మాజీ కన్వీనర్ గవర వెంకటరమణ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో డెంగ్యూపై వినూత్న వీధి నాటిక

విశాలాంధ్ర – భీమిలి : మారుతున్న కాలాలకు అనుగుణంగా ప్రస్తుత సీజన్లో విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలపై అవగాహనకు భద్రం ఫౌండేషన్ కళాకారులు చేస్తున్న వినూత్న వీధి నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది .గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు భద్రం ఫౌండేషన్ కళాకారులు గత కొన్ని రోజుల నుంచి జీవీఎంసీ పరిధిలోని పలు వార్డులలో ఈ ప్రదర్శనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం భీమిలి జోన్‌లో తగరపువలస జంక్షన్, రైతుబజార్‌లలో ఈ నాటిక ప్రదర్శించారు. ముఖ్యంగా దోమల వల్ల ఈ విషజ్వరాలు వ్యాపిస్తున్న నేపథ్యంలో దోమ మాస్కను ధరించి వినూత్న రీతిలో చేస్తున్న ఈ వీధినాటిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఆలోచింపచేస్తున్నాయి. దోమ ఆకారంలో మాస్క్ వేసుకున్న ఒక నటుడు వీధిలోనికి ప్రవేశించి దోమల వ్యాప్తి, విష జ్వరాలపై వివరిస్తున్న తీరు ఆకట్టుకుంటుంది. దోమలను నియంత్రించేందుకు కార్పొరేషన్ అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వలనే తమ సంతానం (దోమల వ్యాప్తి) జరుగుతుందన్నారు. ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారాలు వేయటం, నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉండటం దోమల వ్యాప్తికి కారణం అవుతుంది అన్నారు. అందువల్ల ఎప్పటికప్పుడు ఇంటి ముందు ఉన్న మొక్కల కుండీల్లో గాని, ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్ వెనకాల డొక్కులో గానీ ఓవర్ హెడ్ ట్యాంకులు, టైర్లు, పగిలిన సీసాలు, కొబ్బరిబండాల్లో గాని నీటినీ నిల్వ ఉంచకూడదన్నారు. తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రైడేన్ పాటించి నిల్వ ఉన్న నీటిని పారబోసి, కొత్త నీటిని నింపు కోవాలని సూచించారు దోమ కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరియా చికెన్ గునియా, విష జ్వరాలు కుండా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తప్పనిసరిగా ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని కళాకారులు నాటికలో వివరించారు. సిఎంఓ హెచ్ నరేష్ కుమార్ ఆదేశాల మేరకు మలేరియా విభాగం బయాలజిస్ట్ లు సాంబమూర్తి, ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. సోమవారం జరిగిన ప్రదర్శనలో మలేరియా ఇన్స్పెక్టర్ ఎస్.సూరిబాబు, శానిటరీ సిబ్బంది అశోక్, సన్యాసిరావు, హేమ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. దోమలుగా ఏం.డి.మొహియుద్దీన్, భవాని రాజు, సముద్రం, కుమారి నటిస్తుండగా డేవిడ్ రాజ్, వైశాలిలు నాటికలు కళాకారులుగా పాల్గొన్నారు.

ఆచార్య కె.రాజగోపాల్‌కు అరుదైన గుర్తింపు

విశాలాంధ్ర – విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాయం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అడ్జెంక్ట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య కె.రాజగోపాల్ కు 12వారాల ఎన్‌పిటిఇఎల్ కోర్సులను నిర్వహించడానికి ఏఐసిటిఈ అనుమతి మంజూరు చేసింది. సివిల్ ఇంజనీరింగ్‌లో యూజీ, పీజీ కోర్సులను చదువుతున్న విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే ఫైనైట్ ఎలిమెంట్ మెథడ్స్, కన్సిట్యూటివ్ మోడలింగ్ ఇన్ జియో మెకానిక్స్ కోర్సులను అందిస్తారు. దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఈ కోర్సుకు ప్రవేశాలు పొందుతారు. 2026 జనవరి– ఏప్రెల్ మాసాలలో ఈ కోర్సును నిర్వహిస్తారు. ఈ కోర్సును పూర్తిచేసిన తరువాత విద్యార్థులకు లభించే క్రెడిట్స్‌ను విశ్వవిద్యాలయాలు, జాతీయ విద్య సంస్థలు పరిగణలోనికి తీసుకుంటాయి. ఇటువంటి కోర్సులను నిర్వహించే అవకాశం పొందడం ఎంతో గర్వకారణం. ఈ సందర్భంగా ఆచార్య రాజగోపాల్‌ను ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అభినందించారు. ఇటువంటి కోర్సులను నిర్వహించే అవకాశం పొందడం ఎంతో గర్వకారణం అని అన్నారు.

ఉప్పల అప్పలరాజుకు అమరజీవి తుమ్మల వేంకట్రామయ్య సాహితీ పురస్కారం

విశాలాంధ్ర – విశాఖ : అభ్యుదయ రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ, విశాలాంధ్ర విజ్ఞాన సమితి సంయుక్తంగా అమరజీవి తుమ్మల వేంకట్రామయ్య సాహితీ పురస్కారం – 2025కి అరసం రాష్ట్ర కార్యదర్శి, కవి, నాటక రచయిత ఉప్పల అప్పలరాజును ఎంపిక చేశాయి. అప్పలరాజు విశాఖపట్నం ఈస్టన్ నావల్ కమాండ్ లో డిఫెన్స్ ఫైర్ సర్వీస్‌లో స్టేషన్ ఆఫీసర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. అభ్యుదయ రచయితల సంఘం లో క్రియాశీలకంగాగా చాలా కాలం నుండి పని చేస్తున్నారు. శబ్దచిత్రం, అవతలి వైపుకే.. కవితా సంపుటాలు, రోడ్డు ప్రమాదం, మరో గోళంలోకి దీర్ఘ కవితలు ప్రచురించారు. వీరి లలిత గీతాలు ఆకాశ వాణిలో ఈ మాసపు పాటలో ప్రసారమాయ్యాయి. రంగ స్థల శ్రవ్య రూపకాలు వెలువరించారు. పర్యావరణం, ఎయిడ్స్, పల్స్ పోలియో వంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించే నాటికలు రాశారు. అరసం పక్షాన అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహిత్య లోకంలో తనదైన ముద్ర కనబరుస్తున్నారు. అప్పలరాజుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ప్రకటించడం పట్ల పలు సాహితీ సంస్థలు, రచయితలు హర్షం ప్రకటించారు.

10న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర – భీమిలి : శ్రీ అయ్యప్పస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ పదవ తేదీ బుధవారం భీమిలి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు సుసరాపు మాధవశాస్త్రి (మధు పంతులు) తెలియజేశారు. దాతల సహకారంతో ఏడు బుధవారాల పాటు భీమిలి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన అల్పాహార కార్యక్రమం కూడా డిసెంబర్ పదవ తేదీ బుధవారంతో ముగుస్తుందని, ఆ రోజు ఆలయ వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, భక్తులు మరియు దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించవలసినదిగా ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఏడు బుధవారాల పాటు అల్పాహారం ఏర్పాటుకు సహకరించిన దాతలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆఖరు బుధవారం అల్పాహారాన్ని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మరియు చెన్నా వెంకటేష్ ల ధనసహాయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయ వార్షికోత్సవం మరియు అల్పాహార కార్యక్రమంలో మాలధారులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదం స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాల్యవివాహాలు అరికట్టడానికి వంద రోజుల కార్యాచరణ

కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్ : బాల్యవివాహాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత రాష్ట్రంగా, దేశంగా చేయాలని ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేసిందని ఆ ప్రకారం నవంబర్ 27 నుండి మార్చి 8 వరకు మూడు విడతలుగా ఈ కాంపెయిన్ జరుగుతుందన్నారు. నవంబర్ 27 నుండి అన్ని పాఠశాలలు కళాశాలలు, యూనివర్సిటీలలో ప్రతిజ్ఞ చేసి క్యాంపైన్ నిర్వహించాలన్నారు.విద్యార్థులతో ర్యాలీలు, డిబేట్లు, పోటీలు నిర్వహించాలని, స్కూల్ అసెంబ్లీలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సందేశాలు ఇవ్వాలన్నారు. పోలీస్ అధికారులు పీసీఎంఏ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెళ్లిళ్లు జరిగే సమయంలో బాల్యవివాహాలు జరుగుతున్నది లేనిది పరిశీలించాలని, అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. చైల్డ్ లైన్ అధికారులు ఎన్జీవోలు బాలివివాహాలు జరుగుతుంటే నిలుపుదల చేసి వారికి షెల్టర్ కల్పించాలని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహరహిత జిల్లాగా చేయడానికి అందరూ అధికారులు ఎన్జీవోలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డిఆర్ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రామలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్ పోలియో పై అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ 100 శాతం పోలియో చుక్కలు వేయించాలని భావితరాన్ని పోలియో బారిన పడకుండా చూడాలన్నారు. జిల్లాలో 2,09,652 మంది ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలు ఉన్నారని వారిలో అర్బన్ లో 1,93,090 మంది గ్రామీణ ప్రాంతాల్లో 16,562 మంది ఉన్నారని, వారికి పోలియో చుక్కలు వేయడం కోసం 1062 పల్స్ పోలియో బూత్ లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 85 హైరిస్క్ ప్రాంతాలలో 6,497 మంది చిన్నారులు ఉన్నారని అలాంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోలియో చుక్కలు వేయాలన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఎంపీడీవోలు, సిడిపివోలు అంగన్వాడీలు స్వయం సంఘాలు, సిబ్బంది పల్స్ పోలియో విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ కోరారు. పల్స్ పోలియోపై సినిమా థియేటర్లలో స్లైడ్స్, బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో సీసీటీవీల ద్వారా ప్రచారం చేయాలని జివిఎంసి అధికారులను, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డి ఆర్ ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, డిఎంహెచ్ఓ డా. జగదీశ్వరరావు, డా.శంకర ప్రసాద్,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.అప్పారావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రముఖ సింగర్ కార్తీక్ మ్యూజికల్ షో

విశాలాంధ్ర – విశాఖపట్నం : నగరంలో నిర్వహించిన ప్రముఖ గాయకుడు కార్తీక్ మ్యూజికల్ షో ఆహుతులను ఆకట్టుకుంది. ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించి, ప్రమోట్ చేసి, మెక్‌డోవెల్ సోడా యారి జామ్ సమర్పించిన కార్తీక్ లైవ్ టూర్‌లో భాగంగా ప్రముఖ గాయకుడు మరియు స్వరకర్త కార్తీక్ తన అద్భుతమైన ప్రదర్శనతో వేదికను అలంకరించడంతో వైజాగ్ మరపురాని సంగీత వేడుక ను చూసింది. ఈ మ్యూజికల్ షో లో గాయకుడు కార్తీక్ రొమాంటిక్ క్లాసిక్‌ల నుండి హై టెంపో ఫేవరెట్‌ల వరకు, కార్తీక్ 'మహాగణపతిం', 'కన్నుల బాసలు', 'ముత్యాల ధారలే', 'నా హృదయంలో' మరియు 'అరెరే అరెరే' వంటి పవర్ ప్యాక్డ్ సెట్‌లిస్ట్‌ను అందించారు. ఈ పర్యటన గురించి కార్తీక్ మాట్లాడుతూ, "ఒక కళాకారుడిగా, వేలాది మంది సంగీతంతో పూర్తి ఉత్సాహంతో కనెక్ట్ అవ్వడాన్ని చూడటం కంటే సంతృప్తికరమైనది మరొకటి లేదు. నాపై కురిపించిన శక్తి మరియు ప్రేమ చాలా సంతృప్తికరంగా ఉంది. మనకు ఇష్టమైన పాటలను పంచుకోవడం వల్ల అందరినీ ఐక్యత మరియు ఆనందం యొక్క అందమైన క్షణంలో చేర్చింది" అని అన్నారు. డియాజియో ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మరియు పోర్ట్‌ఫోలియో హెడ్ వరుణ్ కూరిచ్ మాట్లాడుతూ "సంగీతం మరియు స్నేహం ఎల్లప్పుడూ హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా యొక్క గుండెలో ఉంటాయి మరియు ఈ అభిరుచులు భారతదేశపు అతిపెద్ద బ్రాండెడ్ మ్యూజిక్ ఐపీ అయిన యారి జామ్ ద్వారా జీవం పోస్తాయి. గత సంవత్సరం, మేము ఐదు నగరాల్లో 50,000 కంటే ఎక్కువ మంది వినియోగదారులను ఒకచోట చేర్చాము అని చెప్పారు.

సరస్ ఎగ్జిబిషన్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

జిల్లా స్థాయి అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్ : కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుంచి 26వ తేదీ వరకు విశాఖ వేదికగా నిర్వహించనున్న జాతీయ స్థాయి సరస్(సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసియన్స్ సొసైటీ) ఎగ్జిబిషన్ – 2025కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసే నిమిత్తం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యం అవుతారని చెప్పారు. వివిధ రకాల వస్తువులు, వస్త్రాలు, ఉత్పత్తులు ప్రదర్శనలో ఉండేలా 250 స్టాళ్లు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. సరస్ ఎగ్జిబిషన్ నిర్వహణలో అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యమై పటిష్ట ఏర్పాట్లు చేయాలని, విజయవంతంగా జరిపించాలని సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారి డి.ఆర్.డి.ఎ. పీడీ లక్ష్మీపతితో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

బ్యాంకర్లతో సమావేశం.. పోస్టర్ ఆవిష్కరణ

ఇదే అంశంపై సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్లో బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కార్యక్రమ నిర్వహణకు పూర్తిస్థాయి సహకారం అందించాలని, స్వయం సహాయక సంఘాలకు తోడ్పాటు అందించాలని సూచించారు. మైక్రో ఎంటర్ ప్రైజెస్, స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా రుణ సదుపాయం కల్పించాలని, బ్యాంకు లింకేజీ విషయంలో తగిన విధంగా చొరవ తీసుకొని సహాయపడాలని చెప్పారు. అనంతరం వారందరితో కలిసి సరస్ ఎగ్జిబిషన్ కు సంబంధించిన పోస్టర్ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఘనంగా కెకె.రాజు జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – విశాఖ సిటీ : జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కె.కె రాజు పుట్టినరోజు వేడుకలు సోమవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బారి కేక్ కట్ చేసి అభి మానులకు పంచారు. జిల్లా పరిధిలో గల అన్ని నియోజకవర్గాల నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, అభిమానులు కోలాహలంగా తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కేకే రాజు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపి వారికి వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పసుపులేటి బాలరాజు, ఎమ్మెల్సీలు కుంబా రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, తైనాల విజయకుమార్, తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రమేష్ మాతృమూర్తికి నివాళులర్పించిన రామునాయుడు

విశాలాంధ్ర – పెందుర్తి : కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ పెద్దకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పెందుర్తి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్, అనకాపల్లి జిల్లా కార్యదర్శి గొర్లె రామునాయుడు ఘన నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన చింతకుంట రత్నమ్మ దశదిన కార్యక్రమం సోమవారం నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, పశ్చిమ శాసనసభ్యులు గణ బాబు, పిలా గోవింద్, చొక్కాకుల వెంకటరావు, విశాఖపట్నం మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, మార్కెటింగ్ డైరెక్టర్ రెడ్డి రాము తదితర పెందుర్తి నియోజకవర్గ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

ప్రజా దర్బార్‌కి భూ వివాదాలపై ఫిర్యాదులు

విశాలాంధ్ర – విశాఖ : వీఎంఆర్డీఏ ప్రజా దర్బార్‌లో భూ వివాదాలపై పలువురు అర్జీలు అందజేశారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ సోమవారం ప్రజాదర్బార్లో వినతులు స్వీకరించారు. తమ స్థానంలో వీఎంఆర్డీఏ అధికారులు బోర్డు పెట్టారంటూ ఒక మహిళ ఫిర్యాదు చేశారు. వీఎంఆర్డీఏ అనుమతించిన లేఔట్ లోని తమ స్థలాన్ని పక్క వ్యక్తి కబ్జా చేస్తున్నాడని మరొకరు ఫిర్యాదు చేశారు. ప్రజా దర్బార్ కి విభాగాల వారీగా ప్రణాళిక –8, పరిపాలన – 4, ఎస్టేట్ 7, సాంకేతిక – 2. మొత్తంగా 21 వినతులు వచ్చాయి. ప్రజా దర్బార్‌కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ ఆదేశించారు.

గనిశెట్టి కనకరాజును పార్టీ నుండి సస్పెండ్ చేసిన టీడీపీ

విశాలాంధ్ర – పెందుర్తి : పెందుర్తి మండలం చింతగట్ల పంచాయతీకి చెందిన గనిశెట్టి కనకరాజు, దమ్ము రమేష్ ను తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు సోమవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలు ముందు వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించిన కనకరాజు ఎన్నికల అనంతరం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గండి బాబ్జి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే సుదీర్ఘ కాలంగా తెలుగుదేశం పార్టీలో ఉన్న ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులతో కనకరాజుకు గల విభేదాలు మాత్రం సమసిపోలేదు. ఇరువర్గాలు అనేక సందర్భాల్లో గొడవలు పడుతుండే వారు. దీంతో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నారంటూ గనిశెట్టి కనకరాజుపై టిడిపి నాయకులు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీంతో అతనితోపాటు మరో నాయకుడు రాముని కూడా పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు టిడిపి నుండి సస్పెండ్ చేశారు.

భారీ లారీలకు బ్రేకులు లేవు

విశాలాంధ్ర – పద్మనాభం : పద్మనాభం మండలంలో గత కొద్ది నెలలుగా భారీ వాహనాలు అధికలోడితో వేగంగా రాకపోకలు సాగించడం వల్ల వాహన చోదకులు ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. మండలంలో క్వారీల నుంచి, ఇసుక రవాణా, ఇతర రవాణా చేయడానికి ఉపయోగించే భారీ లారీలు నిత్యం రోడ్డుపై అత్యంత వేగంతో ప్రయాణించడం వల్ల ఎదురుగా వచ్చే బైకులు కార్లు ఆటోలు ఇతర చిన్న చిన్న వాహనాలు రోడ్డు కుండా ప్రయాణించే బాటసారులు భారీ వాహనాల వేగం చూసి భయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నివాస ప్రాంతాలు ఉన్నచోట భారీ లారీలు వేగం తగ్గించకుండా వెళ్ళటం వల్ల రోడ్డుకి ఇరువైపులా ఉన్న నివాసాల్లో ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల పద్మనాభం జంక్షన్లో ఓ భారీ లారీ ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. సంబంధిత రవాణా అధికారులు గానీ పోలీసు వారు కానీ దీనిపై దృష్టి సారించకపోవడం వల్లనే భారీ లారీ లు మితిమీరిన వేగంతో వెళ్లిన మమ్మల్ని ఎవరూ ఆపే నాదుడు లేడు అన్న విధంగా వాహనాలను నడుపుతున్నారు. ముఖ్యమైన జంక్షన్ల వద్ద సరైన స్పీడ్ బ్రేకర్లు లేక భారీ లారీలు వేగాన్ని తగ్గించకుండా ఒక లారీ వెనుక మరొక లారీ పోటీ పడుతూ మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్నాయి. పద్మనాభం జంక్షన్ లో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు వేసిన కొన్నాళ్లకే నాశనం అయిపోయినాయి. ప్రమాదకరమైన మలుపు ఉన్నచోట ఏటువంటి స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల మలుపు తిరిగేటప్పుడు ఈ భారీ లారీలు నడిపే డ్రైవర్లు కనీసం హారను కొట్టకుండా లారీలను నడపడం వల్ల ఎదురుగా వచ్చిన వాహనాలు వాటి నుండి తప్పించుకోలేక ఒక్కొక్కసారి రోడ్డు పక్కన ఉన్న తుప్పల్లోకి వెళ్ళిపోతున్నాయి. ఈ భారీ లారీలు నడిపే డ్రైవర్లు కొంతమంది ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వాళ్ళు కావడం వల్ల వారు మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా లారీలను మితిమీరిన వేగంతో తోలుతున్నారు. రవాణా శాఖ వారు పోలీసు వారు ఇప్పటికైనా దృష్టి సారించి ప్రమాదకరమైన మలుపులు ఉన్నచోట, ముఖ్యమైన జంక్షన్లో వద్ద, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తారని స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు వేగ నియంత్రణ పై అవగాహన తెలియజేయడం వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశం ఉన్నదని స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు.

అమేజాన్ బజార్ కస్టమర్ల లావాదేవీల్లో 8 రెట్లు పెరుగుదల

విశాలాంధ్ర – విశాఖపట్నం : తన అత్యంత అందుబాటు ధరల స్టోర్ అమేజాన్ బజార్ ను గత ఏడాది ఆరంభించిన నాటి నుండి కస్టమర్ల లావాదేవీల్లో ఎనిమిది రెట్లు పెంపుదలను సాధించిందని అమేజాన్ నేడు ప్రకటించింది. ప్రధానంగా టియర్ 2 మరియు టియర్ 3 నగరాల్లో అనుసరణ కారణంగా ప్రోత్సహించబడింది. అన్ని ఉత్పత్తులను రూ. 600 లోపు ఫ్యాషన్, జ్యూవలరీ, హోమ్ డెకార్, కిచెన్ వేర్, మరియు ఎలక్ట్రానిక్ యాక్సెసరీస్ వంటి శ్రేణుల్లో పెద్ద స్థాయి ఉత్పత్తులను అమేజాన్ బజార్ అందిస్తోంది. ఇప్పటికే 2 కోట్ల కి పైగా ఉత్పత్తులు లైవ్ లో ఉన్న కారణంగా, కస్టమర్ల విభిన్నమైన అవసరాలు మరియు ఎంపికలను తీర్చడానికి నిరంతరంగా బజార్ ఎంపికను చేరుస్తోంది, భారత్ కస్టమర్లు అందరి కోసం ఆధునికమైన, బడ్జెట్–హితమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి అవకాశం ఇస్తుంది. ఈ సీజన్ లో అమేజాన్ బజార్‌లో కార్ట్‌లో హోమ్ డెకార్ బడ్జెట్ బైస్ సొగసైన సెరామిక్ వైట్ బాటిల్ ఆకారం వేజ్, హ్యాండ్ మేడ్ కాటన్ మక్రామి వాల హ్యాంగింగ్ మిర్రర్, మక్రామి ప్లాంట్ హ్యాంగర్, ప్లాస్టిక్ స్టోరేజ్ బాక్స్, మల్టి పర్పస్ మగ్ సెట్, ఫ్యాషన్ స్టేల్స్ వింటర్ వేర్ డ్రెస్, మెన్స్ ఫుల్ స్లీవ్ కార్డురాయ్ జాకెట్ తదితర ఉత్పత్తులు అందుబాటులో ఉంచినట్టు అసంస్థ ప్రతినిధి చెప్పారు.

సాంసంగ్ సాల్వ్ ఫర్ టుమారోలో ఏఐ పరిష్కారాలు

విశాలాంధ్ర – విశాఖపట్నం : కృత్రిమ మేధస్సు ఇప్పుడు భారతదేశ డిజిటల్ పరివర్తనకు కేంద్రంగా ఉంది. భద్రత, ప్రాప్యత, రోజువారీ సాధికారతను ముందుకు తీసుకెళ్తోంది. ఈ మార్పును ప్రతిబింబిస్తూ, సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో (ఎస్ఎఫ్‌టి) 2025, ఐఐటీ దిల్లీ సహకారంతో, "సురక్షిత, తెలివైన, సమగ్రమైన భారత్ కోసం ఏఐ" అనే థీమ్ కింద వాస్తవ ప్రపంచ ఏఐ పరిష్కారాలను రూపొందించడానికి దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులను ఒకచోట చేర్చింది. ఈ సంవత్సరం "సురక్షిత, తెలివైన, సమ్మిళిత భారత్ కోసం ఏఐ" అనే థీమ్‌లోని ముఖ్యాంశాలు చేర్చారు. సామాజిక ప్రభావంపై దృష్టి సారించిన థీమ్ ఈ ఏఐ థీమ్ విద్యార్థులను బహిరంగ ప్రదేశాలలో భద్రతను పెంచే, దృష్టి లోపం ఉన్నవారికి ప్రాప్యతను మెరుగు పరిచే, నిజ సమయ అత్యవసర స్పందనకు మద్దతు ఇచ్చే సాంకేతికత రూపొందించాల్సిందిగా ప్రోత్సహించింది. ది ఇన్నోవేటర్స్ వారి పురోగతి చక్రవ్యూహ్, ఎర్రర్ 404, ప్యాషనేట్ ప్రాబ్లమ్ సాల్వర్, పెర్సెవియా, సికారియో వంటి బృందాలు ఏఐ ఆధారిత నిఘా నెట్‌వర్క్‌లు, మహిళల భద్రతా యాప్ మొదలుకొని స్మార్ట్ ఎనర్జీ మీటర్లు, దృష్టి లోపం ఉన్నవారి కోసం వేరబుల్ నావిగేషన్ పరికరాల వరకు పరిష్కారాలను ముందుకు తెచ్చాయి. చక్రవ్యూహ్ (ఉత్తరప్రదేశ్): సరిహద్దుల్లో చొరబాటు కార్యకలాపాలపై హెచ్చరికలను పంపడానికి డ్రోన్–ఆధారిత ఏఐ పర్యవేక్షణ వ్యవస్థ. ఎర్రర్ 404 (ఉత్తర ప్రదేశ్): రియల్ టైమ్ ఫాల్ డిటెక్షన్ ఈఆర్‌తో మహిళల కోసం ఏఐ ఆధారిత భద్రతా యాప్, ప్యాషనేట్ ప్రాబ్లమ్ సాల్వర్ (దిల్లీ): ఏఐ ఆధారిత ఎన్‌క్రిప్షన్, ప్రిడిక్టివ్ అలర్ట్‌లతో వికేంద్రీకృత స్మార్ట్ ఎనర్జీ మీటర్ సిస్టమ్, సికారియో (దిల్లీ): అంధులకు రియల్–టైమ్ ఫేస్ రికగ్నిషన్ ఆఫ్‌లైన్ నావిగేషన్ సపోర్ట్‌ను అందించే ఏఐ గ్లాసెస్, థీమ్ విజేత: పెర్సెవియా బెంగళూరు విద్యార్థి తుషార్ షా నేతృత్వంలోని పెర్సెవియా అగ్రశ్రేణి బృందం ఈ థీమ్ కింద ఏఐతో ఆధారిత కళ్ల జోళ్లను సృష్టించింది.

విజయవంతంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర – పద్మనాభం : వైసీపీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలోని యువతి యువకులు గ్రామ ప్రజలనుంచి సంతకాల సేకరణ చేసి భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి చిన్న శ్రీను కుమార్తె సిరమ్మకు ఇవ్వడం జరిగిందని వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు, వైసీపీ మండల యువత అధ్యక్షులు బి.సత్యనారాయణ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.